# నిట్టూర్పు

## – డుంగ్రోత్ నాగరాజు

నిట్టూర్పు- నిర్లిప్తత, అసహనం, విసుగూ, తాపం- భరింపరానిదిగా ఎక్కువైనప్పుడూ, ఓపిక నశించినప్పుడూ కలిగే వింత అనుభవం...!

ఇప్పుడు నేను ప్రస్తావించబోయే 'నిట్టూర్పు' సహనం- నశించో, ఓపిక నశించో విడిచే నిట్టూర్పు గురించి కాదు.

'తాపం' ఎక్కువై 'మదనకీల' ఆరంభమైనప్పుడు ''ఊపిరి పో..సుకునే... నిట్టూర్పు గురించి...!!!

★ ★ ★

గోదావరి ఎక్స్‌ప్రెస్ కోలాహలంగా ఉంది. ప్రయాణీకులు మామూలుకంటే ఈరోజు ఎక్కువగా ఉన్నారు. కారణం తెలీదు. సమయం రాత్రి పది గంటలు. రైలు మరో పావుగంటలో బయల్దేరుతుందనగా మా బోగీలో ఓ మూల చిన్న గందరగోళం!

ఎవరో దొంగ ఓ అమ్మాయి మెళ్ళో ఉన్న బంగారు గొలుసుని కొట్టేసి పారిపోబోతుంటే, బోగీలోని ప్రయాణీకులు వాడ్ని పట్టుకొని, గొలుసు ఆ అమ్మాయికి హేండోవర్ చేసి దేహశుద్ధి చేస్తున్నారు. ఆ జనంలో కలిసి నేనూ.. ఆ- దొంగవెధవకు నా వంతుగా ఓ రెండు పిడిగుద్దులు గుద్ది గొలుసు-అమ్మాయి దగ్గర మార్కులు కొట్టేద్దామనుకున్నాను. కానీ బోగీలో ఆ మూలవరకూ వెళ్ళాలంటే జనసందోహం ఎక్కువగా ఉండి అక్కడి పోవడానికి వీలుకాలేదు. ఐదు నిముషాల తర్వాత రైల్వే పోలీసులొచ్చారు. ఆ గొలుసు దొంగని అరెస్ట్ చేసి, ఆ అమ్మాయిని ఓసారి విచారించి రైలు దిగి దొంగను తీసుకెళ్ళిపోయారు.

ఇదంతా నేనూ అదే బోగీలో దూరంగా ఉండి, నిలబడి గమనిస్తున్నాను. నా మనస్సంతా గొలుసు దొంగను ఓ రెండు గుద్దులు గుద్దనందుకూ, ఆ అమ్మాయి దృష్టిలో పడనందుకూ బాధపడ్తూనే ఉంది.

గొలుసు దొంగని చితకబాదిన వారిలో ఎక్కువమంది కుర్రాళ్ళే ఉన్నారు. దానిక్కారణం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదనుకుంటా! నాలాగే చాలామంది కుర్రాళ్ళు అందమైన ఆ గొలుసు సుందరి దగ్గర ఇంప్రెషన్ సంపాదించడానికైతే... ఏకంగా ఆ గొలుసు సుందరిని ప్రేమించే(?)సెయ్యాలనుకొనే యత్నంలో పరిచయం పెంచుకోవడం కోసం మరికొంతమంది.

ఆ విషయాన్ని ఆ అమ్మాయి తెలిగ్గానే గ్రహించింది.

అప్పటికే పోకిరీ కుర్రాళ్ళ మాటల-ఈటెలు ఆరంభమయ్యాయి. పై సంఘటన జరక్కపోయి ఉంటే ఆ కుర్రాళ్ళు అంత అందమైన అమ్మాయిని చూసి అవకాశం చిక్కినప్పుడల్లా అడ్డమైన కామెంట్లు విసుర్లు విసిరేవారు. కానీ దొంగని దేహశుద్ధి చెయ్యడం అనే చర్య ద్వారా పరోక్షంగా ఆ అమ్మాయితో పరిచయం ఏర్పర్చుకున్న అల్లరి కుర్రాళ్ళు ఇక నేరుగా ఆ అమ్మాయితో మాటల్లోకి దిగిపోయారు. అందులో భాగంగా ఒకడు లేని వినయాన్ని గొంతులో తెచ్చిపెట్టుకుంటూ ''మేడం... ఆ దొంగరాస్కెల్ మీ మెడ నుండి చెయిన్ లాగినప్పుడు ఏమైనా గాట్లు పడ్డాయా? ఏమైనా గాయాలయితే చెప్పండి... నా దగ్గర బ్యాగులో ఫస్ట్‌ఎయిడ్ ఆయింట్‌మెంటుంది.'' అన్నాడు. ఆమె ఎత్తుల వైపు ఆబగా చూస్తూ.

''ఎక్కడ వరకు వెళ్ళాలి మేడం. నా పక్కసీటు ఖాళీగా ఉంది. రండి.. కూర్చోండి...'' అంటూ ఆ అమ్మాయికి సీటు ఆఫర్ చేశాడు ఆర్టిఫీషియల్ సానుభూతి ప్రదర్శిస్తూ. అదే కుర్రాడు పది నిముషాల క్రితం నేను ''ఆ సీటు ఖాళీగా ఉందా?'' అని అడిగితే కనీస మర్యాద లేకుండా- నిష్కర్షగా ''లేదు'' అని చెప్పాడు.

ఆ సంఘటన గుర్తొచ్చి నాలో నాకే నవ్వొచ్చింది. ఎందుకంటే అతని స్థానంలో నేనున్నా అంతే అంటాను. అలాగే చేస్తాను.

అక్కడ పోకిరీల మాటలు అలాగే ఆ అమ్మాయితో సాగుతూనే ఉన్నాయి. క్లుప్తంగా, ముక్తసరిగా చెప్పే సమాధానాలయితే- చెప్పి, మిగతా వాటికి మౌనం వహించసాగిందామె. బోగీలో అందరి కళ్ళూ ఆమెనే గమనిస్తూ 'శల్య' పరీక్ష చెయ్యసాగాయి. అన్ని వందల చూపులకు తను కేంద్ర బిందువు కావడం ఆ అమ్మాయికి ఇష్టం లేనట్లుంది. అందుకేకాబోలు ఆ అల్లరి కుర్రాడు ఆఫర్ చేసిన సీటుని సున్నితంగా తిరస్కరించి, మెల్లిగా జనాన్ని తప్పించుకుంటూ, సూట్‌కేసుని రెండు చేతుల్లోకి మార్చుకుంటూ నేను నిల్చొని ఉన్న బెర్తు పక్కకొచ్చి, నా పక్కనే నుంచుంది గాఢంగా నిట్టూరుస్తూ.

ఆ నిట్టూర్పు బహుశా జనాన్ని తప్పించుకుంటూ, నీరసంగా, అలసటగా రావడంవల్ల సహనం చచ్చి చిరాకు రూపంలో బయటికొచ్చిన నిట్టూర్పు అనుకుంటా.

అక్కడి కుర్రాళ్ళు పాపం... హతాశులయ్యారు. ఆమెనే తదేకంగా- దూరం నుండి చూస్తూ...!

ఆ అమ్మాయి నా పక్కనే నుంచుంది. ఇక నా ఆనందం చూడాలి. ఏ రచయిత- భావానికి దొరకని అనంతానంత ఆనంద అవధులు దాటి నేను విహరిస్తున్నాను. ఆమె తనకు కొద్ది దూరంలో ఉన్న లగేజ్ బెర్త్ మీద సూట్‌కేసు పెట్టి ఆ ప్రక్కనే నిల్చుంది. నాకు ఆమె నుంచోవడం ఇష్టంలేదు. కానీ ఏం చెయ్యను. ఆమెకు సీటు ఇద్దామంటే... నాకే లేదాయే. నేనే నిల్చున్నాను.

ట్రైన్ కదిలింది. వేగం పుంజుకొంది.

ప్రయాణీకులూ, పిల్లలూ మెల్లి మెల్లిగా సీటు వెనక్కు చేరగిలబడి నిద్రలోకి జారుకుంటున్నారు.



కొంతమందయితే నిల్చొన్నచోటే కునికిపాట్లు పడ్తున్నారు. మరికొంతమంది నిలబడే పక్క ప్రయాణీకుల భుజాల మీద తలలు మోపి హాయిగా నిద్రపోతున్నారు.

రైలు వేగంగా పోతూండటంవల్ల చల్లటి గాలి కిటికీలోనుండి వచ్చి, శరీరాన్ని తాకి గిలిగింతలు పెడుతోంది. కొంతమంది ఆ గాలి తమని స్పృశించడం ఇష్టంలేక కిటికీలు మూసివేస్తున్నారు.

వారిని చూసి నాకు మహా కోపం వచ్చింది. నా పక్కన 'గొలుసు సుందరి' నిల్చొని ఉండడంవల్ల ఆ కోపం కాస్తా డైవర్ట్ అయ్యి ఆ అమ్మాయిపట్ల ఆకర్షణీయంగా మారింది. ఇందాక గాలి వీస్తున్నప్పుడు ఆమె గుండెల మీద చున్నీ, ముఖం మీదకు పడ్తున్న ఆమె కురులు... భలే తమాషాగా అన్పించింది.

అరగంట గడిచింది. రైలు ఏదో బ్రిడ్జి మీదుగా పోతోందనుకుంటా... పెద్దగా చప్పుడు చేస్తూ వెళ్ళింది. ఆ చప్పుడుకు పక్క భోగిలో ఓ చంటి పిల్లాడు నిద్రలేచినట్లుంది. గుక్కతిప్పుకోకుండా ఏడుస్తున్నాడు.

వాళ్ళ అమ్మ అనుకుంటా కాసేపు ''లు..లు..లు.. హాయి...'' అంటూ జోలపాడి మళ్ళీ నిద్రలోకి జారుకుందేమో-

ఆమె అలికిడి లేదు. ఆ చంటి పిల్లాడు ఏడ్చి- ఏడ్చి అలసిపోయి తిరిగి పడుకున్నాడు.

అప్పటికే అందరూ నిద్రలో జోగుతున్నారు. కొంతమంది నిల్చున్నచోటే కారిడార్లోనే కూలబడి గుర్రుపెడ్తున్నారు. దాదాపు రైలు మొత్తం గాఢ సుషుప్తిలో ఉంది- అప్పుడప్పుడూ ముసలివాళ్ళు దగ్గే దగ్గులు తప్ప.

నేనూ... ఆమె.. ఇద్దరమే.. మేలుకొని... నిల్చొని ఉన్నాం. నాకూ నిద్రవస్తోంది. కాళ్ళు పీకుతున్నాయి. కానీ... ఎదురుగా- అమ్మాయి.. అందమైన అమ్మాయి. 'మేల్ ఈగో' ఆ అమ్మాయి ముందు క్రింద కూర్చోనివ్వడం లేదు. సరిగ్గా నా పరిస్థితే ఆ అమ్మాయిదీన్నూ. కాకపోతే- తను.. అబల! నాకు నిద్ర ముంచుకొచ్చేస్తోంది. ఆ అమ్మాయి కూడా సన్నగా కునికిపాట్లు పడుతూ, ఒక్కోసారి ఉండుండీ ఉలిక్కిపడి లేస్తోంది.

'నిద్ర'ను తాత్కాలికంగా నిద్రపుచ్చాలంటే ఏదో మాటలు కలపాలి. అదీ ఆమెతో...''

నేను ఆమెవైపే చూస్తున్నాను.

ఆమె కూడా అప్పుడప్పుడు నావైపు చూస్తోంది. మా



## మీనా ఫోజులు



''నాకు చాలామంది అభిమానులు 'సీతారామయ్యగారి మనవరాలు' టైంలోగాని, 'చంటి' టైంలోగాని లేరు. ఈమధ్యనే బాగా ఎక్కువయ్యారు'' అని రాజమండ్రికి వచ్చాక తెల్సిందిట పాపం మీనాకి. ఎలా తెల్సిందని ఓ పాత్రికేయుడు ప్రశ్నించగా ''ఓ చిన్నది తన రూముకి వచ్చి ఫోటోల ఆల్బమ్'' చూపించిందిట. అందులో తనదగ్గర కూడా లేని ఫోజులు, స్టిల్సు ఆ ఆల్బమ్‌లో ఉండటమే కారణం అని వివరించింది.

## ప్లస్ పాయింట్లు

''నాకు ప్లస్ పాయింట్‌నే సన్నగా ఉండటమే. నా ఫిగర్ చూసి మగాళ్ళ కళ్ళు చెదిరిపోతాయి. అలా కళ్ళు చెదరాలనే నేను వుల్లిపొరలాంటి దుస్తులు వేస్తాను. కావాలంటే ఇంకా పల్చటివేస్తాను'' అని పచ్చిగా మాట్లాడే ఆ వర్ధమాన నటి... ఎవరో గుర్తుపట్టేశారుకదా!

**- సత్యమూర్తి**

బోగిలో మేల్కొని ఉన్నది మేమిద్దరమే మరి. అందునా నేను వయస్సులో ఉన్న అందగాడ్నాయే. పైగా బ్రహ్మాచారిని కూడా. ఆ విషయం ఆమెకు నా లేలేత నూనూగు మీసకట్టు చెబుతోంది కూడానూ!

నేను అలాగే చూస్తున్నాను. ఓసారి మా ఇద్దరి చూపులూ కలిశాయ్. నేను ఇదే అదనుగా మెల్లిగా నవ్వాను.

ఆమె మొదట నవ్వలేదు. నా నవ్వుకు ప్రతిగా, ఇబ్బందిగా చూపులు నేలకు జారేసింది.

ఈసారి ఆమే నావైపు చూసింది. నేను మళ్ళీ నవ్వాను. ఆమె కూడా నవ్వింది. పెదవులు విడీ విడవడకుండా!

ఆ నవ్వు అందంగా ఉంది. హాయిగా ఉంది. నేను ఆనందంగా వస్తూన్న ఆవులింతను ఆపుకున్నాను.

మెల్లగా మాట కలిపాను.

''ఎక్కడ వరకు వెళ్తున్నారు.'' నవ్వుతూ మెల్లిగా అడిగాను.

''వైజాగ్'' ముక్తసరిగా చెప్పి ఊర్కొంది.

నన్ను కూడా అలాగే అడుగుతుందనుకున్నాను.

ఆమె అడగలేదు. నేనే చొరవ తీసుకొని చెప్పాను. ''నేనూ వైజాగే.'' అని కొద్దిసేపాగి ''వైజాగ్‌లో ఏ స్ట్రీటులో ఉంటారు మీరు.'' అన్నాను.

''డాబా గార్డెన్స్...'' మళ్ళీ ముక్తసరిగానే సమాధానం చెప్పింది.

''అరే నేనూ డాబాగా..'' అనబోయి మా స్ట్రీటు అది కాకపోవడంతో నాలిక్కరుచుకొని ''ఐ..సీ...'' అన్నాను.

ఆమె పెద్దగా ఏం స్పందించకపోవడంతో, ఇంకా నాకు ఏం మాట్లాడాలో తెలీక మౌనంగా ఉండిపోయాను. ఆమె చెప్పిన 'ముక్తసరి' సమాధానాలు నాకు మాచెడ్డ కోపాన్ని కల్గించేయి.


నిద్రలో ఎవరో ఇటునుండి అటు ఒత్తిగిలుతున్నారు ప్రక్క ప్రయాణీకుడి మీద సగం భారం మోపుతూ...!

మళ్ళీ రైల్లో నిశ్శబ్దం! ఆ నిశ్శబ్దం రైల్లోగాక నా మనస్సులో ఉన్నట్లు అన్పించింది నాకు.

రాజమండ్రి సమీపిస్తోంది.

అప్పుడప్పుడే రాజమండ్రిలో దిగాల్సిన వాళ్ళు- నిద్ర లేచి, దిగడానికి సిద్ధమౌతూ తమ తమ లగేజీ సరిచూసుకుంటున్నారు.

రైల్లో నిశ్శబ్దం భంగమయ్యింది.




రాజమండ్రి స్టేషన్లో రైలాగింది.

స్టేషనంతా హడావిడిగా, గందరగోళంగా ఉంది.

ప్రయాణీకులంతా దిగుతున్నారు. దాదాపు రైలు చాలావరకు ఖాళీ అయ్యింది.

ఆ బోగిలో నాకు ఆమె పక్కనే సీటు దొరకడం- కేవలం యాదృచ్ఛికం.

బయట వెండర్లు హడావిడిగా అరుస్తూ తిరుగుతున్నారు. ''కాఫీ..కాఫీ...'' అంటూ.

ఆ అమ్మాయి కాఫీ తీసుకుంది. నేనేమన్నా తక్కువా? నేనూ అహం కొద్దీ ఒక కాఫీ తీసుకున్నాను.

రైలు బయల్దేరింది స్టేషన్లో ఎనౌన్స్‌మెంటు తర్వాత. అరగంట తర్వాత మళ్ళీ రైల్లో నిశ్శబ్దం. ఇందాకటిలాగా! ఈసారి ఆమె ఓ మగాడి ప్రక్కన కూర్చున్నాను అన్న ఫీలింగ్ లేకుండా రిలాక్స్‌డ్‌గా కూర్చొంది.

నాకు కోపం వచ్చింది. ఈసారి ఆమె అందంగా నవ్వుతూ అంది- ''ఏమిటీ... ఇందాకట్నుండీ మాట్లాడ్డాం మానేశారు.'' అని.

కాఫీ తాగిన ఉత్సాహం ఆమెలో. ఆ ఒక్క అవకాశం చాలు...!!! నేను ఆమెతో కొన్ని క్షణాల్లోనే మాటా మాటా కలిపేశాను.

మాటల్లో చెప్పింది తన పేరు 'శ్రావ్య' అని.

నాకు ఆ పేరంటే చాలా ఇష్టం. (ఆ యిష్టం ఆవిడ చెప్పాకే ఏర్పడిందనుకోండి) నేను నా పేరు చెప్పాను.

మాటల్లో గ్రాడ్యుయేషన్ చేస్తున్నట్లుగా, ఇంకా పెళ్ళి కానట్లుగా కూడా చెప్పింది. కొన్ని నిముషాల్లోనే మేమిద్దరం మాంచి 'ఫ్రెండ్స్' అయిపోయాము.

అందులోనూ, నేను అమ్మాయిల్తో చాలా జోవియల్‌గా ఉంటానులెండి.

శ్రావ్య అందంగా మాట్లాడుతోంది. అలా మాట్లాడేటప్పుడు ఆమె ఎక్స్‌ప్రెషన్స్, కదలికలూ- అలవోకగా గాలికి తమాషాగా ఊగుతూ ఉన్న చెవి జూకాలు నన్ను ముగ్ధుడ్ని చేస్తున్నాయి.

కొన్ని నిముషాల తర్వాత క్రమంగా శ్రావ్య నిద్రలోకి జారుకుంది మాట్లాడుతూనే...

మా బోగిలో 'లైట్లన్నీ' ఆఫ్ చేసి, జీరో వాట్స్ లైట్లు వేశారు. ఆ వెలుతుర్లో శ్రావ్య, పసిమిదేహం మరో కొత్త రంగుని సంతరించుకొని చాలా అందంగా కన్పిస్తోంది.

ఆమె చేతులు రెండు చంకలోకి పోనిచ్చి గట్టిగా రొమ్ముని బిగించి నిద్రపోతోంది.

అలా తను బిగించడంవల్ల రెండు స్థనాలు చేతుల ఒరిపిడికి బయటకు ఎగదన్నుతున్నాయి.

నిండైన పూర్ణకలశాలు. ఐతే నేను చూస్తున్నది వాటిని కాదు. వాటిని బిగించిన చేతులనీ కాదు... ఆ చేతిమీద ఉన్న చిక్కటి రోమాల్ని!

పసిమి దేహం మీద.. రోమాలు... అందంగా!

నాకెవరో చెప్పారు... అలా చేతిమీధ రోమాలు బాగా పెరిగి ఉంటే వారికి 'సెక్స్' కోరికలెక్కువని.

కానీ నాకెందుకో శ్రావ్యని చూస్తే అలా అన్పించలేదు.

ఐనా ఆమెనే తదేకంగా అలా చూస్తూ ఉండిపోవాలన్పిస్తోంది. ఆమె అందం... చుట్టూ ఉన్న చీకటి... ఏకాంతం... ఎవరూ చూడడం లేదన్న ఆలోచన. ఆమె నాకిచ్చిన చనువు... నాకు కొండంత ధైర్యాన్ని కల్గించి... ఆమెపట్ల నాలో నాకు తెలియకుండానే 'ఏవో' కోర్కెలు రగుల్కొంటున్నాయి.

మెల్లగా పడుకున్నట్లు నటించడం ఆరంభించాను.

ఆమె కూడా నిద్రలో జోగుతోంది.

నాకు భయంగా ఉన్నా ఏదో తెలియని ఉత్సుకత. మెల్లిగా కాళ్ళను బెర్త్‌మీదకు లాక్కొని బాసింపట్టు వేసుక్కూర్చున్నాను. విండో డోర్ సగం వరకు తెరిచి ఉండడం చేత గాలి మెల్లగా వీస్తోంది ఏదో చిలిపి కోర్కెలను భుజం తడ్తూ.

నేను కాస్త ధైర్యం చేసి నిద్రలో జోగినట్లుగా కొంచెం జరిగి ఆమె జబ్బకు నా జబ్బను ఆనిచ్చాను.

ఆమెలో చిన్న కదలిక!

మళ్ళీ వెంటనే సర్దుకుంది.

ఈసారి ఇంకాస్త ధైర్యం చేసి ఎడమకాలి బొటన వేలిని ఆమె తొడకు కొంచెం జరిపి చొరవగా లోనికి...

మెత్తగా తగుల్తోంది. ఆమె మౌనం నాకు ధైర్యాన్నిస్తోంది. ఇంకా చొరవ తీసుకున్నాను. కుడి చేతిని మెల్లగా ఆమె భుజం మీదికి పోనిచ్చాను. నిద్రలో ఉన్న వాడిలా నటిస్తూనే.

నాలో వెయ్యి ఓల్టుల కరెంట్ ప్రవహిస్తున్న ఫీలింగ్.

ఆమె కుడి స్థలం మెత్తగా తగుల్తోంది. చక్కిలిగింతలు పెడుతున్నట్లుగా ఉంది.

నాకు ఇంకా ధైర్యం వచ్చింది.

అలాగే... అలాగే... మెల్లగా ఆమె ఒళ్ళోకి చేరుకొని పడుకున్నాను. కొన్ని నిముషాలు ఆమెలో చలనం లేదు. నేను మాత్రం ఆమెలోని సున్నిత అవయవాలనీ, ఎత్తుపల్లాలను తడుముతూ అమర సుఖాన్ని అనుభవిస్తూ అలా అలా...

నాలో క్రమంగా ఉద్రేకం స్థాయి పెరుగుతోంది. అది నన్ను మూర్ఖుడ్ని చేసేస్తోంది.

నా మనస్సు ఏం జరుగుతుందో అన్న విచక్షణనూ, తర్కాన్ని మర్చిపోయింది.

నా చర్యకు ప్రతి చర్యగా ఆమెలో క్రమంగా ఉచ్ఛ్వాస నిశ్వాసల స్థాయి పెరుగుతోంది. అప్పుడు ఆమె స్తనద్వయం నా మెడకు తగిలి... ఆవేశం... ఇంకా ఎక్కువవుతోంది.

ఆమె ఉచ్ఛ్వాస, నిశ్వాసల స్థాయి పరాకాష్టకు చేరుకుంది. ఒక్కసారే ఆమె తన ఒళ్ళో పడుకున్న నన్ను పెదాలతో గట్టిగా హత్తుకుంది.

ఈ అసంకల్పిత చర్య నేనూహించనిది. ఆమె చేతులు నా ఛాతి మీద...

నా చేతులు ఆమె పూర్ణకలశాలతోనూ...

నా పెదవులు ఆమె పాలశంభంల్లాంటి మెడతోనూ దోబూచులాడుతూ ఉంటే... ఆమె చేతులు నా మెడ వెనుకా, పెదవులు నుదురు మీదా ఉన్నాయి.

శ్రావ్య నన్నింకా గట్టిగా గుండెలకు అదుముకుంటోంది. నా పెదవులు ఆమె మెడ నుండి... చుబుకం మీదికి...

అటు తర్వాత ఆమె క్రింది పెదవి దొరికింది. గట్టిగా కొరికాను... వెచ్చగా ఆమె రక్తం నా పెదాలకు తగలడమూన్నూ... అంతకన్నా ముందుగా ఆమె గట్టిగా ''అమ్మా...'' అని అరవడమూన్నూ జరిగిపోయాయి. నేను ఒక్కసారిగా 'సుందరస్వప్నం' చెదిరిపోయిన వాడిలా భయంగా లేచి నిలబడ్డాను అప్రయత్నంగా!

ఆమె అరుపుకు హడావిడిగా రైల్లో ప్రయాణీకులు- నిద్రలేచారు.

లైట్లు వెలిగాయి.

అందరూ అరుపు విన్పించిన చోటకి వచ్చి- ''ఏమైంది. ఏమైంది'' అంటూ ఆమెని విచారిస్తున్నారు. నేను మాత్రం సీటు మీది నుండి లేచి కొద్ది దూరంలో నిలబడి తప్పు చేసినవాడిలా... భయంగా... తలదించుకున్నాను.

'శ్రావ్య' కూడా ఇబ్బందిగా కళ్ళు క్రిందకు జారేసింది. ఆమె క్రింది పెదవి నుండి సన్నగా రక్తం కారుతోంది.

విజయవాడ నుండి మాతోపాటే ప్రయాణిస్తున్న ఓ పెద్దమనిషి ఆమెని అనునయంగా అడిగాడు. ''ఏమ్మా... మళ్ళీ ఏ దొంగ వెధవైనా.. ఏమైనా కొట్టేశాడా? చెప్పు. చైన్ లాగి పోలీసుల్ని పిలిపిద్దాం. ఐనా ఇలా రాత్రివేళల్లో అమ్మాయివి... పైగా ఒక్కదానివి.. ఎలా ప్రయాణం చేస్తున్నావమ్మా. నేనూ వైజాగ్ వరకు వెళ్ళాలి. నీకు తోడుగా వస్తాన్లే.'' అంటూ తన సీటుని నాకు చూపించి, నా సీట్లో, శ్రావ్య ప్రక్కనే కూర్చున్నాడు.

ఆ పెద్దమనిషి నిర్వాకానికి ఏం చెయ్యాలో తెలీక నేనూ శ్రావ్య మౌనంగా ఉండిపోయాం.

అక్కడున్న చాలామందికి నేను చేసిన 'ఘనకార్యం' అర్థమయ్యింది. అంతా మళ్ళీ ఎవరి సీట్లకు వాళ్ళు వెళ్ళిపోయారు ముసిముసిగా నవ్వుకుంటూ!

నాకు చాలా ఇబ్బందిగా అన్పించింది. శ్రావ్య నావైపు ఓరకంట చూసి, పెదవి నుండి కారుతున్న రక్తాన్ని నాలుకతో తుడుచుకుంటూ, అది ఎవరికీ కన్పించకుండా దాచి పెట్టడానికి ప్రయత్నిస్తూ ఆమె గాఢంగా నిట్టూర్చింది. ఆ నిట్టూర్పు అనవసరంగా గందరగోళం జరిగి బోగిలో రసాభస ఐనందుకు చిరాకువల్ల వచ్చింది.

నాకు మాత్రం నవ్వొస్తోంది.

విజయవాడలో దొంగ బంగారుగొలుసుని దొంగిలిస్తే జనాలు వాడ్ని ఉతికిపారేసి పోలీసులకు అప్పగించారు.

మరి బంగారంలాంటి ఆమె మేని సుగంధాల్ని- అధరామృతాన్ని దొంగిలించిన నాకు మాత్రం ఎటువంటి శిక్షలేదు. పైగా జనం దానికి ఆమోదముద్ర వేసినట్లుగా- ముసిముసిగా నవ్వుకోవడం!!

ఈ ఆలోచనతో నేనూ నిట్టూర్చాను గాఢంగా! కొద్దిసేపటి తర్వాత శ్రావ్య నిట్టూర్చింది. అయితే మా ఈ ఆఖరి రెండు నిట్టూర్పులు తాపం తాళలేక!!

రైలు పెద్దగా కూతపెడుతోంది. పాపం... అది దానికి కలిగిన విసుగువల్ల వచ్చిన నిట్టూర్పులా ఉంది.

★

## జ్ఞాపకాలు



''ఏమండీ మన శోభనంనాటి జ్ఞాపకాలు ఏమైనా వున్నాయా'' అనడిగింది అరవైఏళ్ళ సుందరి.

''వున్నాయి. అప్పుడు పాలు లీటరు ధర అర్ధరూపాయే.'' చెప్పాడు భర్త.

- ఎల్. ప్రపుల్లచంద్ర (ధర్మవరం)

## మా ఆయన

''మా ఆయన తాగొస్తే మా ఇంట్లో వాళ్ళందరినీ నిద్రపోనివ్వడు.''

''ఫరవాలేదే! మా ఆయన తాగొస్తే వీధిలో వాళ్ళను కూడా నిద్రపోనివ్వడు.'' చెప్పింది రాజ్యలక్ష్మి.

## ముందే తెలిస్తే

వంట చేస్తూ భార్యతో కోపంగా అన్నాడు అన్నారావు- ''నీకు వంట రాదని ముందే తెలిస్తే నిన్నసలు పెళ్ళి చేసుకునేవాడినే కాను.''

''మీకూ వంట చేయటం సరిగా రాదని తెలిస్తే నేనూ మిమ్మల్ని చేసుకునేదాన్నికాదు.'' విసురుగా సమాధానమిచ్చింది మంగ.

- పి.వి. రమణకుమార్ (చిలకలూరిపేట)

## కేసు

''ఆగవయ్యా! ఆగు... నీ స్కూటర్‌కి లైటు లేదు. నీ మీద కేసు బుక్ చేయాలి.'' చీకట్లో వస్తున్న స్కూటరిస్ట్‌ని చూసి చేయి ఊపుతూ చెప్పాడు కానిస్టేబుల్.

''రావద్దు... అడ్డురావద్దు. ఈ స్కూటర్‌కి బ్రేకులు కూడా లేవు. కంగారుగా చెప్పాడు స్కూటరిస్ట్.

- గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)

